గ్రంథాలయ అధ్యాపక పోస్టుకు
దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి- నగరి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి గ్రంథాలయ అధ్యాపక నియామకం కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లైబ్రరీ సైన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి 55శాతం మార్కులతో ఉలత్తీర్ణత సాధించిన వారు తమ బయోడేటా, పీజీ మార్కులిస్టు, కాన్వొకేషన్‌తో ఈనెల 3వ తేదీ ఉదయం 10.30 గంటలకు కళాశాలలో హాజరు కావాలన్నారు. గ్రంథాలయ శాస్త్రంలో పిహెచ్‌డి, యూజీసీ, నెట్, ఏపీ సెట్, ఏపీ స్లెట్ అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు.

రైతు పక్షపాతి ప్రభుత్వం

రైతు భరోసా రూ .170.84 కోట్లు విడుదల : మంత్రి పెద్దిరెడ్డి

రైతు భరోసా మెగా చెక్కును అందిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ సగిలి షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

రైతు సంక్షేమ ప్రభుత్వంగా, దేశంలో ఏరాష్ట్రం లేనివిధంగా మన రాష్ట్రంలో రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ, గనులు భూగర్భశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ రైతు భరోసా- పిఎం కిసాన్ పథకం ద్వారా 2023 -24 వరసగా 5వ సంవత్సరంలో మొదటివిడత నిధులను కర్నూలు జిల్లా, పత్తికొండ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి రైతుల బ్యాంక్ ఖాతాలకు జమచేసే కార్యక్రమంను లాంఛనంగా ప్రారంభించగా వర్చువల్ విధానం లో వీక్షించేందుకు జిల్లా స్థాయి కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రారెడ్డి, రాష్ట్ర మోదిలియర్ కార్పొరేషన్ ఛైర్మన్ బులెట్ సురేష్, స్త్రీశిశు సంక్షేమ శాఖ రాయలసీమ జోనల్ ఛైర్మన్ శైలజరెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమ ప్రభుత్వంగా, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్టంలో 51,10,194మంది రైతులకు రూ.3923.18కోట్లు, చిత్తూరు జిల్లాలో 2,27,010 మంది రైతులకు రూ.170.84 కోట్లును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల బ్యాంకు ఖాతాలకు జమచేయడం జరుగుతుందని తెలిపారు. 75 శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలని ఉద్దేశంతో గ్రామస్థాయిలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయిలోనే రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ, పంటల ఈ క్రాప్, రాయితీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు వంటి అన్నిరకాల సదుపాయాలు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందుతున్నాయని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసాకు అర్హత ఉండి ఇంకా రాని రైతులు రైతు భరోసా కేంద్రాలలోను, స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్‌గా చిత్తూరుకు వచ్చేసిన వెంటనే జిల్లాలోని మామిడి రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం వివిధ కంపెనీల ప్రతినిధులతోనూ మాట్లాడి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించారని తెలిపారు. అంతకుముందు వ్యవసాయ శాఖ అనుబంద శాఖలు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ మంత్రి, కలెక్టర్ పరిశీలించారు. మార్చి, ఏప్రిల్, మే నెలలో వర్షాలకు పంటలు దెబ్బతిన్న 1110మంది రైతులకు 66.52లక్షల మెగా చెక్కును, జిల్లాకు సంబంధించి రైతు భరోసా - పీఎం కిసాన్ పథకంకు అర్హులైన 2,27,010మంది రైతులకు గాను రూ.170.84 కోట్లు మెగా చెక్కును మంత్రి పెద్దిరెడ్డి అందించారు. అలాగే జిల్లా అటవీ శాఖలో పనిచేసి మరణించిన వారి కుటుంబాలకు ఏడుగురు జిల్లా అటవీశాఖ ద్వారా ఫారెస్ట్ బినేవాలెంట్ ఫండ్ కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు చొప్పున 7మందికి లక్షా 75వేలు చెక్కులను మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. నగర మేయర్ ఆముద, జడ్పీ చైర్‌పర్సన్ రమ్య, స్త్రీ శిశు సంక్షేమశాఖ జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ భారతి, జిల్లా అటవీ శాఖ అధికారి చైతన్య కుమార్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మురళికష్ణ, ఉద్యానశాఖ డిడి మధుసూదన్ రెడ్డి, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, మత్స్య శాఖ, పట్టు పరిశ్రమ, ఏపిఎంఐపి, పశు సంవర్ధక శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ కు సిద్ధం

- 89 వేల హెక్టార్లలో సాగు
- సబ్సిడీ విత్తనాలు పంపిణీ

ఆర్‌బికెలో వేరుశనగ విత్తనాలు రైతులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ఈ ఏడాది మే నెలలోనే వర్షాలు కురవడంతో వర్షాధారంగా సాగుచేసే వేరుశనగ పంటని రైతులు ముందస్తుగా తమ పొలాలను దుక్కి చేసి విత్తనాలు విత్తేందుకు సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాల్లో వేరుశనగ విత్తనాలు సబ్సిడీ ధరకు అర్హులైన రైతులకు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విస్తీర్ణంతో సంబంధం లేకుండా పట్టాదారు పాసుపుస్తకం ఉన్న రైతులకు బస్తా (30కిలోలు) వేరుశనగ కాయలు మాత్రమే సబ్సిడీ ధరకు ఇవ్వడంతో విస్తీర్ణం ఎక్కువగా ఉన్న రైతులకు విత్తనకాయలు అధికంగా ఇవ్వాలని కోరుతున్నారు.

ప్రభుత్వం సరఫరా చేస్తున్న వేరుశనగ విత్తనాలు సిద్ధం చేసుకొని జూన్ మాసంలోపే ఖరీఫ్ సాగు కోసం దుక్కులు సిద్ధం చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో నేల తడిగా ఉంటుందని ఈ సమయంలో వేరుశనగ విత్తేందుకు భూమిని చదును చేసుకోవడం మంచిందని వ్యవసాయశాఖ జిల్లాలోని ఖరీఫ్ రైతులకు సూచిస్తోంది.

చిత్తూరు జిల్లాలో 31 మండలాలకు సంబంధించి ఖరీఫ్ సీజన్‌కు సాధారణంగా 89వేల హెక్టర్లలో వివిధ పంటలను సాగు చేయనున్నారు. ఇందులో ప్రధానంగా వేరుశనగ 56 వేల హెక్టార్లలో, వరి 7,500 హెక్టార్లలో, కందులు నాలుగు వేల హెక్టార్లలో, ఉలవలు 3500 హెక్టార్లలో, ఇతర పంటలు సాగు చేయనున్నారు. ప్రధానంగా అత్యధికంగా సాగు కానున్న వేరుశనగ పంటకు సంబంధించి రైతులకు విత్తనాల కొరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విత్తనకాయల పంపిణీని ప్రారంభించారు. జిల్లాకు ఇప్పటి వరకు 34 వేల క్వింటాళ్లు వేరుశనగ విత్తనాలు రాగా 502 రైతు భరోసా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్లు, పంపిణీ చేయడం జరుగుతోంది. రైతులకు కావాల్సినంత విత్తన పంపిణీ చేపడుతున్నట్లు అధికారులు అంటున్నారు. అదేవిధంగా వివిధ వరి రకాల విత్తనాలు సిద్ధంగా ఉన్నాయి. వేరుశనగ విత్తనకాయలతోపాటు కందులు, ఉలవలు ఇవ్వనున్నారు.

విత్తన కాయల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం 40శాతం మేర సబ్సిడీ ఇవ్వనుంది. కిలో ధర 85.80 రూపాయలు ఉండగా 34.32 రూపాయలు సబ్సిడీ ఇవ్వనున్నారు. సబ్సిడీ పోను కిలో 51.48 రూపాయలు కాగా 30 కిలోల బస్తా ధర రు.1544.40లతో రైతుకు ఇవ్వనున్నారు. రైతులు ఎటువంటి ఇబ్బంది లేకుండా విత్తన కాయలు పంపిణీ ప్రారంభం కాగానే ఫోన్ ద్వారా, వాలంటీర్ల ద్వారా రైతులకు సమాచారం ఇవ్వడం, ఆ సమాచారం మేరకు రైతులు నేరుగా రైతు భరోసా కేంద్రాల వద్దకు వచ్చి ఎటువంటి ఇబ్బంది లేకుండా తీసుకెళ్లే ఏర్పాట్లు చేశారు. జిల్లా విభజన తర్వాత మొట్టమొదటిసారిగా చేయనున్న ఈ పంపిణీకి ఏర్పాట్లు పకడ్బందీగా చేశారు. వేరుశనగ విత్తనకాయలతో పాటు సాగు చేసేందుకు 42 క్వింటాల్ల పెసలు, 380 క్వింటాళ్ల కందులు, 42క్వింటాల రాగి, 414క్వింటాళ్ల జీలుగ, 1302 క్వింటాళ్ల జనుము, 15 క్వింటాళ్ల పిల్లిపెసర విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతోంది. ఎన్నడూ లేనివిధంగా వర్షాలు సకాలంలో కురుస్తుండడంతో రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు.

ఖరీఫ్ సీజన్‌కు మొత్తం 18915 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా 7652 టన్నుల నిల్వలు ఉన్నాయి. డిఏపి 5007 టన్నుల అవసరం ఉండగా 1590 టన్నుల నిల్వలు, ఎంఓపి 1752 అవసరం ఉండగా 449 టన్నుల, ఎన్‌పికె 10225 టన్నుల అవసరం ఉండగా 4767 టన్నులను, ఎస్ఎస్‌పి 1727 టన్నుల అవసరం ఉండగా 349 టన్నులను ఇతర ఎరువులు 943 టన్నుల అవసరం ఉండగా విడతలవారీగా మిగతా సరఫరా కానుంది.

మంచి దిగుబడి వచ్చే అవకాశం...

- చిన్నబ్బ మందడి, రైతు, వసంతాపురం గుడిపాల మండలం

సకాలంలో వేరుశనగ విత్తనాలు వేస్తే వంట కూడా సకాలంలో రావడం వస్తుంది. ప్రభుత్వం వేరుశనగ విత్తనాల పంపిణీ చేయడం, వర్షాలు అనుకున్నంత మేరకు వస్తుండడం వల్ల రానున్న కాలంలో వేరుశనగ పంట సాగు చేసుకునేందుకు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నాం. ముందుగా సాగు చేసుకోవడం ద్వారా తుఫానుల వల్ల కురిసే భారీ వర్షాల నుండి పంటను కాపాడుకునే వీలు ఉంటుందని పంట ముందుగా సాగు చేస్తే మంచి దిగుబడి కూడా వస్తుందన్నారు.

సకాలంలో విత్తనాలు ఇవ్వాలి..

- జి.బుజ్జమ్మ, మహిళ రైతు, ఎస్ఆర్.పురం మండలం

జూన్ నెలలో పంట సాగు చేస్తే ఎక్కువ దిగుబడి లభించడంతో పాటు కూలీలతో కూడా ఇబ్బంది ఉండదు. పంట కోత సమయంలో వర్షాలతో ఎక్కువగా నష్టపోవడం జరుగుతోంది. అలా జరగకుండా జూన్ నెలలో పంట వేయడం ద్వారా మరోపంట సాగు చేసుకునేందుకు వీలవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగా విత్తనాలను ఇవ్వడం ఆనందంగా ఉంది.

సబ్సిడీ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి

- మురళీ కృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

ఖరీఫ్ 2023 సీజన్ కొరకు సబ్సిడీ వేరుసెనగ, అపరాల విత్తనాలు మే నెలాఖరు నాటికి పంపిణీ చేయుటకు ప్రభుత్వం సన్నాహాలు చేసింది. పచ్చిరొట్ట విత్తనాలు 50శాతం సబ్సిడీతో ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాలలో పంపిణీ చేస్తున్నాం. రైతుల పొలాల నుండి మట్టినమూనాలను సేకరించి వాటి విశ్లేషణ ఆధారంగా మట్టిపరీక్షల ఫలితాల ఆధారంగా రైతులక కావలసిన ఎరువులు సరఫరా చేయుటకు తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ ఖరీఫ్ సీజన్‌లో 957నమూనాలను సేకరించి మట్టి పరీక్ష కేంద్రం తిరుపతికి పంపడమైంది. ఫలితాలు అందిన వెంటనే రైతులకు సూచనలు చేస్తాం.

బాలికల ఉన్నత పాఠశాలలో
ఆర్జెడీ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి- రొంపిచెర్ల: మండలంలో ప్రభుత్వం పాఠశాలలో జరుగుతున్న నాడు- నేడు పథకంలో భాగంగా అభివద్ధి చేసిన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను కడప ఆర్జెడి వెంకట కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించే విద్య సామాగ్రిని పరిశీలించారు. జూన్ 2న రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పర్యటన ఉంటుందన్నారు. రికార్డులు పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఆర్జెడీ వెంకట కృష్ణారెడ్డి

భూస్వామి అండతో మహిళపై దాడి

ఇంటికి తాళం - పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

విలేకరులతో మాట్లాడుతున్న బాధితురాలు శారద

ప్రజాశక్తి- పలమనేరు: ఓ భూస్వామి అండతో నిరుపేద మహిళపై దాడి చేసి ఇంటి నుంచి తల్లి పిల్లలను గెంటేసి, ఆపై ఇంటికి తాళం వేసిన సంఘటన పలమనేరు రూరల్ మండలం కొలమాసనపల్లి గ్రామంలో గురువారం ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితురాలు శారద తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాధితురాలు శారద మాట్లాడుతూ గ్రామంలోని శవన్‌కాలనీలో 20 సంవత్సరాల క్రితం ఇల్లు కట్టుకొని కూలి చేసుకుని జీవించుచున్నానని తెలిపారు. అయితే మే 31వతేది ఉదయం గ్రామ భూస్వామి అయినా రత్నారెడ్డి ఆమె అనుచరులు, దేవేంద్ర, నిర్మల, వినోద్ ఇంటి దగ్గరికి వచ్చి ఒంటరిగా ఉన్న తనని సాయంత్రం లోపు ఇల్లు ఖాళీ చేయకపోతే ఇంటికి బీగాలు వేస్తామని బెదిరించి వెళ్లారని, సాయంత్రం 6 గంటల సమయంలో తాను వంట చేస్తుండగా రత్నారెడ్డి ఆదేశాలతో పై తెలిపిన ముగ్గురు మహిళ అని చూడకుండా దుర్భాషలాడి, తన గొంతు పట్టుకుని, కిందపడేసి, ఈడ్చుకొచ్చి బయటపడేశారని కంటతడి పెట్టుకుంది. తమ పిల్లలు ప్రాధేయపడుతున్న వినిపించుకోకుండా మీ అంతు చూస్తామని బెదిరించి ఇంటికి తాళాలు వేసుకుని వెళ్లిపోయారని వాపోయింది. ఈ విషయం పైన పలమనేరు పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు వచ్చి రత్నారెడ్డి వద్ద ఉన్న తాళాలు తీసుకుని ఇంటి తలుపు తీయగానే స్టవ్ మీద ఉన్న వంట పాత్ర కాలి మాడి మసై పోయిందని ఇంటిలో ఎవరైనా ఉండి ఉంటే వారి పరిస్థితి ఏమైపోయి ఉండేదో అని కన్నీటిపర్యంతమైంది. తనకు జరిగిన విషయం పైన పోలీస్ అధికారులు విచారించి బాధ్యులైన రత్నారెడ్డితోపాటు వారి అనుచరులపై కఠిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

ప్రజా సంక్షేమమే జగన్ ప్రభుత్వ ధ్యేయం..

డిప్యూటీ సిఎం నారాయణస్వామి

పాలసముద్రంలో డిప్యూటీ సిఎం..

ప్రజాశక్తి -పాలసముద్రం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి గడప వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు డిప్యూటీ సీఎం, ఎక్సైజ్ శాఖ మంత్రి కె.నారాయణస్వామి తెలిపారు. గురువారం ఆముదాల సచివాలయ పరిధిలోని రంగాపురం, ఆముదాల దళితవాడ, ఎల్ఎన్.పురం, పుల్లయ్య గుంట, రేణుకాపురం గ్రామాల్లో ఎంపీపీ శ్యామల శివప్రసాద్, జెడ్పిటిసి సభ్యులు అన్నలగా, ఎంపీటీసీ లికిత, సర్పంచ్ అనురేఖ సమీక్షంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వపథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా, ఏమన్నా సమస్యలున్నాయా లేదా అని ఆరా తీశారు. డిప్యూటీ సిఎం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో పథకాల కోసం జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేది, ఇంతటి సంక్షేమ పథకాలు, అభివద్ధి టిడిపి పాలనలో జరగలేదని అన్నారు. జగనన్న కాలనీ పేరుతో కొత్తఊరులు వెలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తులసీరామ్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివ ప్రకాష్ రాజు, ఎంపీడీవో శ్రీనివాసన్, తహశీల్దార్ బాబు, ఐకెబి ఏపీఎం పరిధి మస్తాన్, ఎంఈఓ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



రామకుప్పంలో ఎమ్మెల్సీ భరత్, ఎంపి రెడ్డప్ప

రామకుప్పం: వైసిపి పాలనలో ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చిత్తూరు జిల్లా ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని బందార్లపల్లి పంచాయతీ కదమాను వంక గ్రామంలో గడపగడపకు మనప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సకాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. అర్హులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేసి నిర్మిస్తామని తెలిపారు. వీధుల్లో సిసిరోడ్లు, తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలు చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. జడ్పిటిసి నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, మండల కన్వీనర్ బాబు రెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, సర్పంచ్ రాజగోపాల్, ఎంపిటిసి సౌమ్య, నేతలు రామకష్ణారెడ్డి, సుగుణప్ప, బోర్వెల్ చంగారెడ్డి, సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాసులు, శ్రీవర్ధన్, ప్రభుత్వ వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



బంగారుపాళ్యంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

బంగారుపాళ్యం: ప్రజలకు వైఎస్సార్‌సీపీ హయాంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన అందుతోందని పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు అన్నారు. గురువారం మండలంలోని గుంతూరు సచివాలయంలో 170గొల్లపల్లి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే అని అన్నారు. ప్రతి లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకుంటున్నారని తెలిపారు. అనంతరం గడపగడపకు వెళ్లి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, ఏఎంసీ ఉపాధ్యక్షులు సర్దార్, సర్పంచ్ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ బెన్‌రాజ్, ఏఈలు గుణశేఖర్ రెడ్డి, కిషోర్, గురువారెడ్డి, శ్రీధర్ రామిరెడ్డి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ఉత్తమం

ఏపీ ఎస్‌సిఎఫ్‌సి డైరెక్టర్ చిన్న రాముడు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించడంతోపాటు వినియోగదారులకు కల్తీలేని కూరగాయలను అందించాలని డైరెక్టర్ చిన్నరాముడు జిల్లాలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను కోరారు. జిల్లాలోని కుప్పం నియోజకవర్గంలో ప్రకృతి వ్యవసాయం సాగును ఆయన పరిశీలించారు. అలాగే ప్రకతి వ్యవసాయం కోసం ఎంపికైన రైతులకు ఒక్కో రైతుకి 9,500 విలువగల విత్తనాలు, వ్యవసాయ పనిముట్లను అందించారు. ఈసమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహులు, కుమారస్వామి, మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో 100మందికి పైగా షెడ్యూల్డ్ కులానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ రైతులతో డైరెక్టర్ చిన్న రాముడు

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

న్యాయ సేవాసదన్ కార్యదర్శి కరుణ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కరుణ కుమార్

బాలల హక్కులను పరిరక్షించాలసిన బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక జిల్లా కోర్టులో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి ఛాంబర్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాలల హక్కులను పరిరక్షించాలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జూన్ 1 నుండి 30వరకు నెలరోజుల పాటు బాలకార్మిక నిర్మూలన, బాలల అనేక విధాలుగా నిరాధానికి గురవుతూ ఉంటారని అన్నారు. వీటన్నిటినీ గమనించిన నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్టింగ్ చైల్డ్ రైట్స్ సూచనల మేరకు, మన గౌరవ చీఫ్ జస్టిస్, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ వారి సూచనల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలో బాలల హక్కులను సంరక్షించడానికి నిర్వహించడం కోసం అనేకవంతమైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాలల హక్కులను పరిరక్షించడానికి రాజ్యాంగంలో నిర్దేశించిన అంశాలలో ఉన్నవి మనం గమనించి ఈ నెలరోజులలో జిల్లాలో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ర్యాలీలు అవగాహన సదస్సులు నిర్వహించడం, అలాగే బాలలను వ్యాపిటేషన్ చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లైన్ డిపార్ట్మెంట్స్, చైల్డ్ వెల్ఫేర్, లేబర్, దిశా మహిళా పోలీసులు అనేకవంతమైన లైన్ డిపార్ట్మెంట్ సహాయంతో ఏకతంగా పని చేస్తామని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలన్నారు.

కుమార స్వామిరెడ్డి సేవలు మరువలేనివి



ప్రజాశక్తి- పలమనేరు: ఎల్ఐసిలో 37 సంవత్సరాలగా పనిచేసి పదవీ విరమణ పొందిన కుమారస్వామి రెడ్డి సేవలు మరువలేనివి పలువురు నేతలు అభిప్రాయ పడ్డారు. కుమారస్వామి రెడ్డి పదవీవిరమణ సందర్భంగా గురువారం సాయంత్రం స్థానిక ఎల్ఐసి కార్యాలయం ఆవరణలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ కుమారస్వామి రెడ్డి కవిగా, రచయితగా, సైకాలజిస్టు, అలుపెరగని కామ్రేడ్‌గా పలు ప్రజాసంఘాలలో పనిచేస్తూ అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఆయనతో కలిసి పనిచేయడం మధుర జ్ఞాపకాలను మిగిల్చిందని సహచర ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి నెల్లూరు డివిజన్ ఏఓ గోపాల కష్ణయ్య, ఏఏఓ రవిచంద్రన్, బ్రాంచ్ సెక్రెటరీ గౌరీశంకర్ రెడ్డి, ప్రెసిడెంట్ మునిరాజ, సత్యనారాయణ మూర్తి, బిఎస్ఎన్ఎల్ నాయకులు సుకుమార్, సిపిఎం నాయకులు గిరిధర్ గుప్తా, ఆంజి, ఎల్ఐసి ఏజెంట్ ప్రదీప్, ఎల్ఐసి సిబ్బంది పాల్గొన్నారు.

ఫైర్ ఆఫీసర్‌గా డి.సుబ్బరాజు

బాధ్యతలు స్వీకరిస్తున్న ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు

ప్రజాశక్తి- నగరి: నగరి ఫైర్ ఆఫీసర్‌గా డి.సుబ్బరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. పీలేరు ఫైర్‌స్టేషన్ నుంచి బదిలీపై ఆయన నగరికి విచ్చేశారు. గత ఫైర్ ఆఫీసర్‌గా ఉన్న మస్తాన్ సుబ్బరాజుకు బాధ్యతలను అప్పగించారు. అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన ఏర్పరచడం, ప్రమాదాల సమయంలో త్వరితగతిన వెళ్లి అదుపుచేయడం లాంటి అంశాలపై ప్రత్యేక దష్టి సారిస్తానని ఆయన తెలిపారు.

నిరుపేదలకు అన్నదానం

పేదలకు అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- కుప్పం: నియోజకవర్గంలో అన్న క్యాంటీన్ ద్వారా ప్రతినిత్యం పేదలకు అన్నదానం చేస్తూ పేదల కడుపులు నింపుతూ ప్రజల మన్ననలు పొందుతున్న అన్న క్యాంటీన్ గురువారం 347 రోజుకు చేరుకుందని తెలుగుదేశం నాయకులు తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో నియోజకవర్గానికి ఒక్కొక్క అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చే క్యాంటీన్‌గా ఉండేది ఈక్రమంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈక్యాంటీన్లను మూసివేయడంతో తెలుగుదేశం పార్టీ కొంతమంది నాయకులు సొంత నిధులతో ప్రారంభించి ప్రస్తుతం దాతల సహాయంతో ఈక్యాంటీన్ నడుస్తూ పేదల కడుపులు నింపుతూ రోజురోజుకు ప్రజాధారణ పొందుతుందని తెలిపారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల దిగువవీధిలోని శ్రీ సీతా సమేత యోగాభిరామస్వామి వారి కళ్యాణోత్సవం భక్తులకు కనువిందు చేసింది. మూడు రోజులుగా జరుగుతున్న మూల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలలో భాగంగా బుధవారం స్వామివారి మూల విగ్రహాలకు ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం కళ్యాణ మండప వేదికపై సీతా సమేత యోగాభిరామస్వామి వారి ఉత్సవ విగ్రహాలకు కల్యాణోత్సవాన్ని నిర్వహించి భక్తులకు కనువిందు చేయించారు. అనంతరం పురవీధులలో ఉత్సవ విగ్రహాలను ఊరేగించగా భక్తులు కర్పూర హారతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు

కుప్పం నియోజకర్గంలో అధికారిక హోదా

ప్రజాశక్తి- కుప్పం: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర కంచర్ల శ్రీకాంత్ లోకల్ ప్రోటోకాల్ కోసం కుప్పం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. ఈ మేరకు మే 19వ తేదీ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరి ముత్యాలరాజు ఆదేశాలు వెలువరించారు. దీనికి సంబంధించిన లెటర్ గురువారం కంచర్ల శ్రీకాంత్‌కి అందించడం జరిగింది. గత ఏప్రిల్‌నెలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కంచర్ల శ్రీకాంత్‌కు తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కంచర్ల శ్రీకాంత్‌కు లోకల్ ప్రోటోకాల్ రావడం వల్ల, నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాలు అన్నింటిలో పాల్గొనే అవకాశం పెరగడంతో పాటు, కుప్పం మున్సిపాలిటీ ఎక్స్ అఫీషియో మెంబర్‌గా మున్సిపల్ సమావేశాల్లో కూడా పాల్గొనే అవకాశం దక్కింది. కుప్పం నియోజకవర్గ ప్రజలకు సేవచేసేందుకు తనకి దక్కిన గొప్ప అవకాశం అని, ఈ అధికారిక హోదాను ఉపయోగించి, కుప్పం ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కషి చేస్తానని కంచర్ల శ్రీకాంత్ తెలిపారు.

కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు

ప్రజాశక్తి- పలమనేరు: పట్టణంలోని మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు డిమాండ్ చేశారు. అందులో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్యం అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గురువారం కార్మికుల సమావేశం ఏఐటియుసి పట్టణ కార్యదర్శి మంజునాథ్, నియోజకవర్గ మద్దెల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కార్మికులకు సంబంధించిన పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేస్తూ ప్రతి కార్మికునికి వివరాలు తెలియజేయాలన్నారు. ప్రతి సంవత్సరం కార్మికులకు యూనిఫారం ఆప్రాన్, సోపు, నూనె, చెప్పులు, మంజూరు చేయాలని, కార్మికులకు పనిముట్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పలమనేరు పట్టణం విస్తరణ పెరిగినందు వలన కార్మికులకు పనిభారం ఎక్కువైందని, అదనపు సిబ్బందిని నియమించడానికి ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని, కార్మికులపై రాజకీయ వేధింపులు అరికట్టాలని కోరారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఈనెల మూడో తేదీన మున్సిపల్ యూనియన్ వర్కర్స్ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ పారిశుద్ధ్య ఔట్సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

'అభివృద్ధి, సంక్షేమం వైసీపీ ప్రభుత్వానికే సాధ్యం'

గ్రామాల్లో పర్యటిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే జెడ్‌పి చైర్మన్

ప్రజాశక్తి- వికోట: రాష్ట్రంలోని పేదప్రజల అభివృద్ధి సంక్షేమం వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎంపి రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ తెలిపారు. మండల పరిధిలోని కొంగాటం పంచాయతీపై గల కుప్పం గ్రామ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ భరత్ ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. పడిగల కుప్పం సచివాలయంకు సంబంధించిన ఎగువ గందారుమాకులపల్లి, దిగువ గందారుమాకులపల్లి, వీరాపురం, పడిగలకుప్పం, జేబి కొత్తూరు, విజయనగరం తదితరగ్రామాల్లో ప్రతి గడపను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలు సక్రంగా అందుతున్నాయా లేదా అని క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. కొంతమంది తమకు ప్రభుత్వ గహాలు కావాలని కోరగా వెంటనే సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ఎన్నికల సమయంలో గందారుమాకులపల్లి, జేబీ కొత్తూరు గ్రామాలకు ప్రధాన రహదారి నిర్మిస్తామని ఇచ్చిన హామీ మేరకు వాటిని పూర్తి చేసినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేతత్వంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తున్నారని కొనియాడారు. ఉచితాలతో రాష్ట్రాన్ని దివాలా తీస్తున్నారని గగ్గోలు పెట్టే దేశం నేతలు తాము అధికారంలోకి వస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేస్తామనడం విడ్డూరమన్నారు. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకోవడం గర్వకారణం అన్నారు. సకాలంలో రైతులకు వేరుశనగ విత్తన కాయలు అందుబాటులోకి తీసుకొచ్చి, రైతు భరోసా నిధులను వారి వ్యక్తిగత ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని రైతులు సక్రమంగా ఆ డబ్బులను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. అభివద్ధి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు మరల ఆదరించాలని వారు పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం వల్లే ధైర్యంగా ప్రజల ముందుకు వెలగలుగుతున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, సర్పంచ్ అనిత జయరాం రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాల గురునాథ్, వైస్ ఎంపీపీలు తమీంఖాన్, లక్ష్మణ్ రెడ్డి, రెస్కో మాజీ చైర్మన్ ఆర్‌హెచ్. జయరాం రెడ్డి, ఎంపీటీసీ కమలనాభంతోపాటు సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సహాయం

కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సహాయం అందిస్తున్న సమితి సభ్యులు

ప్రజాశక్తి- కార్వేటినగరం: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పద్మజకు సహయసేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సహాయాన్ని అందించినట్లు స్వచ్చంద సంస్థ అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షులు టి.తిరుమలయ్య, న్యామతుల్ల తెలిపారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ మేజర్ పంచాయతీ కార్వేటినగరం పరిధిలోని విజయమాంబాపురం గ్రామానికి చెందిన పద్మజ కిడ్నీవ్యాధితో బాధపడుతున్నట్లు సమాచారం అందడంతో సహదయ సేవాసమితి సభ్యులు స్పందించి తక్షణ సహాయం కింద రూ.15వేలు నగదును అందించడం జరిగిందన్నారు. ఆరోగ్యం కుదుట పడేంతవరకు ఆర్థిక సహాయాన్ని అందించడానికి సంస్థ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు జయచంద్రను, హరిబాబు, మాజీ ప్రధానకార్యదర్శి సర్దార్, సంస్థ సభ్యులు గణేష్, గురుప్రసాద్, సేవాసంస్థ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

సర్పంచ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- రొంపిచెర్ల: స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ రాయచోటి ఇబ్రాహీమ్ ఖాన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇబ్రహీంఖాన్‌కు సచివాలయ సిబ్బంది, వైసీపీ నేతలు, అభిమానులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్‌చేసి అందరికి పంచి పెట్టారు. రొంపిచెర్ల గ్రామప్రజలు తనపై చూపిస్తున్న అభిమానానికి సర్పంచ్ కతజ్ఞతలు తెలిపారు. సచివాలయ సిబ్బంది సర్పంచ్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రవిచంద్రబాబు, వైఎస్ఆర్సిపి జిల్లా మైనారిటీ కార్యదర్శి సైదుల్లా ఖాన్, జిల్లా మైనారిటీ సెల్ సెక్రటరీ మొహమ్మద్ రఫీ, వైసీపీ నాయకులు మహబూబ్ బాషా, బాషా సాహెబ్, చిన్న నాగరాజా, లక్ష్మయ్య పాల్గొన్నారు.

బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన ఎంపీడీవో

ప్రజాశక్తి- గుడిపల్లి
మండలంలోనిబాలుర వసతి గహాన్ని గురువారం మండల ఎంపీడీవో రమణ పరిశీలించారు. వసతి గహంలో క్రిమి,కీటకాలు ప్రవేశించకుండా తలుపులు, కిటికీలను మరమ్మతులు చేపట్టాలన్నారు. అలాగే మరుగుదొడ్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలని, వసతి గహప్రాంగణంలో విద్యుత్‌లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పిల్లలకు నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆయన ఆదేశించారు. సదరు వసతిగహ వార్డెన్ పైన పేర్కొన్న మౌలికసదుపాయాల కల్పన కొరకు అంచనాలు తయారుచేసి నిధుల మంజుల కొరకు జిల్లా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు.

బాలుర వసతి గృహాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో రమణ

క్షుద్ర పూజల కలకలం

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం:

మండలంలో గురువారం క్షుద్ర పూజల కలకలం రేపిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులకు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పిళ్లారికుప్పం గ్రామపంచాయతీ మూలూరు చెరువు మద్రిపల్లి నుంచి మంగుంటకు వెళ్లే మార్గమధ్యంలో ఉన్న చెరువు వద్ద క్షుద్రపూజల చేయడంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఉదయం నుంచి రాత్రి వరకు ద్విచక్రవాహనాల్లో కొంతరు అనుమానితులు చక్కర్లు కొడుతున్నారని ఎవరికి ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళనకు గురౌతున్నారు. పోలీసులు సంబంధిత అధికారులు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన

యువకుడు మృతి

ప్రజాశక్తి- రొంపిచెర్ల:
మండలంలోని బండ క్రిందపల్లి గ్రామపంచాయతీలోని తిరుపతి- మదనపల్లి జాతీయ రహదారిలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గణేష్(16) తీవ్రంగా గాయపడ్డారు. దీంతో అతన్ని మెరుగైన వైద్యం అందించడానికి తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతున్న ఫజులుపేటకు చెందిన గణేష్ గురువారం మృతి చెందాడు. యువకుడి మతితో గ్రామంలో విషాదఛాయలు ఆలుముకున్నాయి.

ముదిరిన ఇంటి స్థల వివాదం

ఇరు వర్గాల ఘర్షణ- కేసు నమోదు

ప్రజాశక్తి- సోమల: మండలంలోని ఇరికిపెంట పంచాయతీ ఈ నడింపల్లి, ఎమ్మెవారిపల్లి గ్రామాలకు చెందిన ఇరువర్గాల వారు ఇంటి స్థలం వివాదంతో ఘర్షణపడి రక్తగాయాల పాలయ్యారు. ఒక వర్గం వారు పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో మరొక వర్గం వారు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆసుపత్రి సిబ్బంది సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెడ్ కానిస్టేబుళ్లు ముని ప్రసాద్, నాగేష్ తెలిపారు. ఘర్షణ పడ్డ వారు గోసల నవీన్, అక్కులప్ప వర్గీయులుగా పోలీసులు తెలిపారు.

విద్యుత్ తీగలు తగిలి పాడి ఆవు మృతి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: విద్యుత్తు తీగలు తెగిపడి పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని గొల్లపల్లి పంచాయతీ ఎర్రాండ్లపల్లి దళితవాడలో చోటు చేసుకున్నది. బాధిత రైతు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం రాత్రి ఆవుని ఇంటి ఆవరణంలో కట్టిఉంచి నిద్రిస్తుండగా గురువారం ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో విద్యుత్ తీగలు తెగిప ఆవుకు తగలడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. ఈ సమాచారాన్ని విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయగా వారు పరిశీలించారని, అనంతరం ఆవుకు పశు వైద్యనిపుణులు శవ పరీక్ష చేసి ఖననం చేసినట్లు తెలిపారు.

జయరామ్ మొదలియార్ మృతికి సంతాపం

ప్రజాశక్తి- నగరి: నగరి మున్సిపాలిటి పరిధిలోని కెవిఆర్.పేటకి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు జయరామ్ మొదలియార్ గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ భౌతికకాయాన్ని సందర్శించి సంతాపం తెలియజేశారు. అనంతరం మతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సంక్షిప్త వార్తలు

నేటి నుంచి ఆమరణ నిరాహార దీక్ష

న్యాయం కోసమే ఈ పోరాటం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని నలుగురు విలేకరులపై తప్పుడు కేసు నమోదు చేసినందుకుగాను న్యాయం కోసం శుక్రవారం మండల కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోనున్నట్లు జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పొన్న యుగంధర్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలో ఎస్సై లోకేష్ పాత్రికేయులపై అక్రమ కేసులను బనాయించడం దారుణమన్నారు. మీడియా వారికి మద్దతుగా మండల కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోనున్నట్లు తెలియజేశారు. జిల్లా ఎస్పీ స్పందించి తప్పుడు ఎఫ్ఐఆర్ సష్టించిన ఎస్ఐను సస్పెండ్ చేసే వరకు ఈ దీక్ష కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

నేడు కంచి గరుడసేవ

ముస్తాబవుతున్న కరకంఠేశ్వర ఆలయం

ప్రజాశక్తి- నగరి: పట్టణ పరిధిలో టీటీడీ ఆధీనంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత కరియమాణిక్య స్వామి ఆలయంలో శుక్రవారం కంచి గరుడసేవ నిర్వహించనున్నారు. ఈ ఉత్సవానికి సంబంధిత ఏర్పాట్లను టీటీడీ అధికారులు ప్రారంభించారు. గరుడసేవను పురస్కరించుకొని ఆలయం వద్ద ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ ఆవరణలో ఇప్పటికే చలువపందిళ్లు ఏర్పాటు చేశారు. మావిడాకులు, పుష్పాలతో ఆలయాన్ని అలంకరించారు. ఆలయ అధికారి వెంకటరమణ ఏర్పాట్లు పర్యవేక్షిస్తుండగా ఆలయ సేవకులు భక్తులు కంచిగరుడసేవ పనుల్లో పాలుపంచుకుంటున్నారు. కంచి గరుడసేవ జరిగే మాడవీధుల్లో ఊరేగింపుగా వచ్చే భక్తులకు ప్రసాదాలుగా మజ్జిగ, శీతలపానీయాలు అందించేందుకు పలువురు దాతలు ముందుకువస్తున్నారు.

నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్‌గా థామస్

ప్రజాశక్తి- వెదురుకుప్పం:

గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి బాధ్యులుగా డాక్టర్ థామస్‌ను నియమిస్తూ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటన తెలియజేసినట్లు మండల టిడిపి నాయకులు తెలిపారు. గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ డాక్టర్ థామస్ నియమిస్తున్నట్లు అధికారికంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించినట్లు చెప్పారు. ఆయన నియామకం పట్ల నియోజకవర్గ టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

వేరుశనగ విత్తనాలు పంపిణీ



ప్రజాశక్తి- రొంపిచెర్ల: రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామని వైఎస్ఆర్సిపి నాయకులు కమలాకర్‌రెడ్డి అన్నారు. గురువారం బండక్రిందపల్లి గ్రామపంచాయతీ రైతు భరోసా కేంద్రంలో రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రైతుల అభివద్ధి ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కషి చేస్తున్నారని అన్నారు.

జిల్లా ఎపిడబ్ల్యూజెఎస్ అధ్యక్షులుగా శివకుమార్

ప్రజాశక్తి- పలమనేరు:

చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమైక్య నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు రామకష్ణ తెలిపారు. గురువారం చిత్తూరు జిల్లా అధ్యక్ష కమిటీ ఏర్పాటుపై మీడియా సమావేశంలో మాట్లాడారు. చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా కంగుంది శివకుమార్‌ను యూనియన్ అభిప్రాయంతో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. త్వరలోనే జిల్లా కమిటీ ఏర్పాటు జరుగుతుందని జర్నలిస్టు సమస్యలపై పరిష్కారం కోసం ముందుకు వెళ్తామని తెలిపారు.

8న రామకుప్పం ఎంపిపి ఎన్నిక

ప్రజాశక్తి - రామకుప్పం: రామకుప్పం మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, రెండవ ఉపాధ్యక్ష ఎన్నికలు ఈనెల 8వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాధాకష్ణ తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్, జిల్లా కలెక్టర్ ఉత్తర్వులతో ఎన్నికలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ఎన్నికలకు మండలంలోని ఎంపీటీసీలు తప్పక హాజరు కావాలని కోరారు. మండల పరిషత్ అధ్యక్ష, రెండవ ఉపాధ్యక్ష ఎన్నికలు గత మూడుసార్లుగా నిర్వహించి ఎంపిటిసిలు ఎవ్వరు హాజరు కాకపోవడంతో వాయిదా పడింది. 8వ తేదీ అయిన ఎన్నికలు జరుగుతాయా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి- రొంపిచెర్ల: మండల పరిధిలో ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దష్టిలో ఉంచుకొని గురువారం ఎస్సై శ్రీనివాస్ పీలేరు- తిరుపతి హైవే రోడ్డుపై యాక్సిడెంట్ల నివారణ కోసం భారీ గేట్లు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ప్రజల రక్షణ కోసం యాక్సిడెంట్లు జరగకుండా యాక్సిడెంట్లు నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యాక్సిడెంట్లో నివారణపై వాహనదారులకు సూచనలు ఇవ్వడం జరిగింది.

టీటీడీ ట్రస్టులకు రూ.7.64 లక్షలు విరాళం

ప్రజాశక్తి- తిరుమల
రష్యాకు చెందిన అచ్యుత మాధవ దాసు అనే భక్తుడు టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న వివిధ ట్రస్టులకు గురువారం రూ.7లక్షల 64వేలు విరాళంగా అందించారు. దాత తరపున ఆయన స్నేహితుడు శ్రీకృష్ణ కన్నయ్య దాస్ టీటీడీ పరిపాలన భవనంలో ఈవో ఎవి ధర్మారెడ్డికి విరాళం డీడీలను అందజేశారు. ఇందులో ఎస్వీబీసీ ట్రస్ట్‌కు రూ 1 లక్ష 64 వేలు, ఎస్వీ అన్నప్రసాదం, గోసంరక్షణ, ప్రాణదాన, విద్యా దాన, వేద పారాయణ ట్రస్టు, శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంలకు రూ.లక్ష చొప్పున విరాళం అందించారు.

IN THE COURT OF THE
X ADDLDISTRICT JUDGE; TIRUPATI
A.S.N0.4/2022
k.Latha and 3 others ...Appellants
Vs
E.Ramanadham Naidu and others
..Respondents

NOTICE TO RESPONDENTS
1 TO 12,15 TO 18 AND 24

R.1) E.Ramanadham Naidu s/o Rangaiah Naidu,
R.2) V.Reddeppa Naidu s/o Munirathnam Naidu
R.3) E.Krishnamurthy Naidu s/o Rangaiah Naidu
R.4) E.Narayanaswamy Naidu s/o Munaswamy Naidu
R.5) E.Nagarathnamma w/o Munasawmy Naidu
R.6) E.Venkata Prasad s/o Munaswamy Naidu
R.7) E.Hemalatha w/o G.Krishnamoorthy Naidu, Nos 1 TO 7 are residing at Rayavaripalle village, Kamavaram post, Pulicherla mandal, Chittoor district
R.8) E.Dhamodhara Naidu s/o Sundharaiah Naidu, residing at Rayavari police village, Kamavaram post Pulicherla mandal, Chittoor district.
R.9) L.Parthasarathi Naidu s/o Venkatamuni Naidu residing at D.No.11-265, SV Nagar, MR Palli, Tirupati
R.10) L.Vijayasaradhi Naidu s/o Venkatamuni Naidu residing at D.No.11-205, SV Nagar, Tirupati -2
R.11) G.Jayaramireddy s/o Krishna Reddy, residing at D.No.1 1-212, SV Nagar, Tirupati 2
R.12) G.Lakshmi Devi w/o G.Jayarami reddy Housewife, residing at 11-212, SV Nagar, Tirupati-2
R.15) V.Rajendra Naidu s/o V.Munirathnam Naidu Mallapugaripalle, Rayalcheruvu post, Pakala mandal,Chittoor district
R.16) G.Usharani w/o Narayanaswamy
R.17) Ushasree Apartments, rep.by Ravi s/o not known near Apartment, SV Nagar, Tirupati
R.18) Sanath kumar s/o not known, staying at Usha sree Apartments, SV Nagar, Tirupati
R.24) C.Nagarathnamma w/o D.Venkatanaryana, Suraiahgaripalli village and post, H/o S.Nadimpalli, Somala Mandal, Chittoor district.

Please take Notice that the above appeal filed by the appellants against you is posted to 19-6-2023 for your appearance and you are directed to appear before the X Additional District Judge, Tirupati on 19.6.2023 at 10.30 a.m. either in person or through an advocate and file your objections. Otherwise your matter will be decided exparte.

Date of Hearing: 19.06.2023
By order of Court
M.MOHAN RAJU
Advocate, Tirupati